# అనంత కరుణా ప్రధాత, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో, ఖుర్ఆన్ అంటే ఏమిటి?

అల్ ఖుర్ఆన్ అల్ కరీమ్ అనేది సకల లోకాల ప్రభువు మరియు సృష్టికర్త అయిన అల్లాహ్ యొక్క వాక్కు. మానవాళికి వారి సృష్టి ఉద్దేశ్యాన్ని అందజేసేందుకు గానూ మరియు ఇహలోకంలోనూ, పరలోకంలోనూ వారికి సుఖసంతోషాలు ప్రసాదించే సన్మార్గం వైపు మార్గదర్శకత్వం చేసేందుకు గానూ, మరణానంతరం ఎదుర్కోబోయే శాశ్వతమైన దుఃఖం నుండి వారు విముక్తి పొందేందుకు గానూ, ఆయన దానిని తన అంతిమ ప్రవక్త మరియు సందేశహరుడైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింప జేసినాడు. ఇది అవతరింప జేయబడిన దైవగ్రంథాల పరంపరలో చిట్టచివరిది, పూర్వగ్రంథాలలో ఇంకా మిగిలి ఉన్న సత్యాన్ని ధృవీకరిస్తున్నది మరియు వాటిలోని (ఈ ఉమ్మత్ కు ఉపయోగపడే) దైవాదేశాలను పునః ప్రకటిస్తున్నది.

పవిత్ర ఖుర్ఆన్ ఒక అమోఘమైన సంకేతం మరియు (ప్రళయ దినం వరకు నిలిచి ఉండే) ఒక శాశ్వత మహిమా మరియు అద్భుతం. ఇది అల్లాహ్ యొక్క అంతిమ సందేశహరుడైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ప్రవక్తృత్వానికి ఒక దృఢమైన నిదర్శనం. అల్లాహ్ మానవాళిని మరియు జిన్నాతులను ఇలాంటి దానిని ( ఖుర్ఆన్ ను పోలిన దానిని తయారు చేసి) తీసుకు రావాలని సవాలు చేశాడు, దానిలోని కనీసం ఒక అధ్యాయాన్ని పోలినదైనా సరే. అయినప్పటికీ, వారు అలా చేయలేక పోయారు.

1400 ఏళ్ళ క్రితం అవతరించ బడినప్పటి నుండి, ఖుర్ఆన్ వచనాలను వక్రీకరించే మరియు మార్పులు చేర్పులు చేసే వారి హస్తం దానిని చేరుకోలేక పోయింది. అది అవతరింప జేయబడిన అరబీ భాషలో సురక్షితంగా భద్రపరచబడి ఉన్నది. ఎందుకంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అంతిమ ఘడియ వరకు దాని సంరక్షణను నిర్ధారించి ఉన్నాడు.

పవిత్ర ఖుర్ఆన్, ఇస్లాం ధర్మం యొక్క ప్రధాన మూలాధారం. ఇది అన్ని సమయాలలో మరియు అన్ని ప్రదేశాలలో మానవ జీవితాన్ని నియంత్రించే, శాసించే మరియు పరిపాలించే దైవిక చట్టం. ఇది సకల లోకాల సృష్టికర్త అయిన అల్లాహ్ ను మాత్రమే ఆరాధించమని పిలుపునిస్తుంది. మానవుడు తన ప్రభువు గురించి మరియు తన అసలు ధర్మాన్ని గురించి తెలుసు కోవలసిన ఆవశ్యకత ఏమిటో చూపిస్తుంది. విశ్వ సృష్టి ఆరంభం, మానవ సృష్టి యొక్క దశలు, భూత భవిష్యత్తుల గురించి తెలుపుతుంది; పూర్వ ప్రవక్తల (అలైహిమ్ అస్సలాం) గాథల గురించి, అల్లాహ్ వారికి ఎలా సహాయం చేసాడో మరియు వారి శత్రువులను ఎలా నాశనం చేసాడో తెలుపుతున్నది. ఇంకా ఇది ఆరాధనల మరియు లావాదేవీల నియమ నిబంధనలను గురించి తెలుపుతుంది; ప్రశంసనీయమైన నైతిక విలువల వైపు పిలుపునిస్తుంది; ఖండించదగిన చెడు అలవాట్లు, దుర్గుణాలకు వ్యతిరేకంగా హెచ్చరికలను చేస్తుంది; ఇంకా విశ్వాసుల శాశ్వత నిలయం స్వర్గమని, పాపం చేసే వారి మరియు అవిశ్వాసుల శాశ్వత నిలయం నరకమని తెలియజేస్తుంది; ఇంకా పరలోకంలోని విధివ్రాత గురించిన వివరాలు కలిగి ఉన్నది.

ఈ మహా దివ్యగ్రంథం యొక్క ప్రాముఖ్యత కారణంగా, అల్లాహ్ దానిని అరబీ భాషలో పంపినాడు మరియు దానిని మానవాళికి తెలియ జేయమని ఆదేశించాడు; ప్రియమైన పాఠకులారా! - దాని అవగాహనను సులభతరం చేసేందుకు మరియు దానితో గట్టి సంబంధం ఏర్పరుచు కునేందుకు వీలుగా, మీ భాషలో దాని భావార్థం యొక్క అనువాదాన్ని మీకు అందించడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నది. ఏదేమైనా అనువాదం ఎంత ఖచ్చితమైనది అయినప్పటికీ, అది మానవ శక్తికి మించిన పనే మరియు పవిత్ర ఖుర్ఆన్ లో ప్రస్తావించబడిన అద్భుత వచనాల గొప్ప అర్థాలను ప్రదర్శించేంత స్థాయికి చేరుకోజాలదు. అందువలన దానిని చక్కగా అర్థం చేసుకునేందుకు, మీరు అరబీ భాషను నేర్చుకోవాలని మేము గట్టిగా సిఫారసు చేస్తున్నాము.

ప్రవక్తలపై శాంతి కురుయుగాక మరియు సకల ప్రశంసలు, కృతజ్ఞతలు కేవలం సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కే శోభిస్తాయి.

ఎన్సైక్లోపీడియా ఆఫ్ అల్ ఖుర్ఆన్ అల్ కరీమ్

www.quranenc.com

పవిత్ర ఖుర్ఆన్ ఎన్‌సైక్లోపీడియా వెబ్‌సైట్ (www.quranenc.com) లోని ప్రతి ఆయతు ముందు ఒక నోట్స్ విండో ఉన్నది. ఆ నోట్స్ విండో ద్వారా, ఈ అనువాదాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి మీ సూచనలు మరియు వ్యాఖ్యలను స్వీకరించడానికి మేము సంతోషంగా ఎదురు చూస్తున్నాము. మీరు మాతో సంప్రదించాలనుకుంటే, తప్పక మాకు ఇమెయిల్ చేయండి: info@quranenc.com

అనంత కరుణా ప్రధాత, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో,
ఖుర్ఆన్ అంటే ఏమిటి?